06-09-2020 "అవ్యక్తబాప్‌దాదా" ఓంశాంతి రివైజ్: 16-03-1986 మధువనము

## " ఆత్మిక డ్రిల్లు "

బాప్‌దాదా పిల్లలందరి స్వీట్ సైలెన్స్ స్థితిని చూస్తున్నారు. ఒక్క సెకండులో సైలెన్స్ స్థితిలో స్థితమయ్యే అభ్యాసాన్ని ఎంతవరకు చేశారు? ఈ స్థితిలో ఎప్పుడు కావాలంటే అప్పుడు స్థితమవ్వగలరా లేక సమయం పడ్తుందా? ఎందుకంటే మీ అనాది స్వరూపమే స్వీట్ సైలెన్స్. ఆది స్వరూపము శబ్దంలోకి వచ్చే స్వరూపము. కాని సైలెన్స్ మీ అనాది అవినాశి సంస్కారము. కనుక మీ అనాది సంస్కారాన్ని, అనాది స్వరూపాన్ని, అనాది స్వభావాన్ని తెలుసుకుంటూ ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆ స్వరూపంలో స్థితమవ్వగలరా? 84 జన్మలు శబ్దంలోకి వచ్చేవే కనుక సదా శబ్దంలో వచ్చే అభ్యాసముంది. కాని అనాది స్వరూపము సైలెన్స్, అంతేకాక మళ్ళీ ఈ సమయంలో చక్రము పూర్తి అయ్యే కారణంగా వాపస్ సైలెన్స్ ఇంటికి వెళ్ళాలి. ఇప్పుడు ఇంటికి వెళ్ళే సమయం సమీపంలో ఉంది. ఇప్పుడు ఆది, మధ్య, అంత్యము - మూడు కాలాల పాత్రను సమాప్తం చేసి మీ అనాది స్వరూపము, అనాది స్థితిలో స్థితమయ్యే సమయము కనుక ఈ సమయంలో ఈ అభ్యాసం చాలా అవసరము. నేను కర్మేంద్రియాల పై విజయీగా అయ్యానా? అని మిమ్ములను మీరు పరిశీలించుకోండి. శబ్దంలోకి రావాలని కోరుకోకపోయినా ఈ నోటి శబ్దము తనవైపుకు ఆకర్షించడం లేదు కదా. దీనినే ఆత్మిక డ్రిల్లు అని అంటారు.

ఎలాగైతే వర్తమాన సమయ ప్రమాణంగా శరీరానికి వచ్చే అన్ని జబ్బులకు చికిత్సగా ఎక్సర్‌సైజ్ (వ్యాయామం) నేర్పిస్తారో, అలా ఈ సమయంలో ఆత్మను శక్తిశాలిగా చేసేందుకు ఈ ఆత్మిక ఎక్సర్‌సైజు చేసే అభ్యాసం కావాలి. ఇప్పుడు నలువైపులా ఎలాంటి వాతావరణమున్నా, అలజడి ఉన్నా శబ్దంలో ఉంటూ శబ్దానికి అతీతమైన స్థితిలో ఉండే చాలాకాలపు అభ్యాసము కావాలి. ఇలాంటి అభ్యాసము చేయడం తెలుసా? మీ బలహీనతల అలజడి ఉన్నా, సంస్కారాల గురించిన వ్యర్థ సంకల్పాల అలజడి ఉన్నా, ఇలాంటి అలజడి సమయంలో స్వయాన్ని అచలంగా(స్థిరంగా) చేసుకోగలరా లేక సమయం పడ్తుందా? ఎందుకంటే సమయం పడ్తే అది ఎప్పుడైనా మోసం చేస్తుంది. సమాప్తి సమయంలో ఎక్కువ సమయం లభించదు. అంతిమ రిజల్టు తెలిపే పేపరు కేవలం కొద్ది సెకండ్లు మరియు నిముషాలదే ఉంటుంది. కాని నలువైపులా ఉన్న అలజడి వాతావరణంలో అచలంగా ఉంటేనే నంబరు లభిస్తుంది. ఒకవేళ చాలాకాలము అలజడి స్థితి నుండి అచలంగా అయ్యేందుకు సమయం పట్టే అభ్యాసం ఉన్నట్లైతే సమాప్తి సమయంలో ఎలాంటి రిజల్టు వస్తుంది? అందువలన ఈ ఆత్మిక ఎక్సర్‌సైజు చేసే అభ్యాసం చేయండి. ఇలాంటి పేపరు వస్తుందని ముందే తెలిపిస్తున్నాము. కాని నంబరు చాలా కొద్ది సమయంలోనే లభిస్తుంది. స్థితి కూడా శక్తిశాలిగా ఉండాలి.

దేహము, దేహ సంబంధాలు, దేహ సంస్కారాలు, వ్యక్తి లేక వైభవాలు, వైబ్రేషన్లు, వాయుమండలము అన్నీ ఉంటున్నా అవేవీ ఆకర్షించరాదు. దీనినే నష్టోమోహా సమర్థ స్వరూపమని అంటారు. ఇలాంటి అభ్యాసముందా? మనుష్యులు ఆక్రందనలు చేస్తున్నా మీరు అచలంగా ఉండాలి. ప్రకృతి, మాయ మొదలైనవన్నీ చివరి ప్రయత్నంగా ఎంతగా తమ వైపు ఆకర్షించినా, మీరు వాటికి అతీతంగా మరియు తండ్రికి ప్రియంగా అయ్యే స్థితిలో లవ్‌లీన్‌గా ఉండండి. దీనినే చూస్తూ

చూడనట్లు, వింటూ విననట్లు... అని అంటారు. ఇలాంటి అభ్యాసముండాలి. దీనినే స్వీట్ సైలెన్స్ స్వరూప స్థితి అని అంటారు. ఇప్పుడు కూడా బాప్‌దాదా సమయం ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా లోపముంటే ఇప్పుడు కూడా నింపుకోవచ్చు ఎందుకంటే చాలాకాలపు లెక్కను వినిపించాము. కనుక ఇప్పుడింకా కొద్దిగా అవకాశముంది కనుక ఈ అభ్యాసం వైపు పూర్తిగా(ఫుల్‌గా) అటెన్షన్ ఉంచండి. పాస్ విత్ ఆనర్‌గా అవ్వాలన్నా, పాస్ అవ్వాలన్నా దాని ఆధారము ఈ అభ్యాసము పైననే ఉంది. ఇలాంటి అభ్యాసముందా? సమయమనే గంట మ్రోగితే తయారుగా ఉంటారా లేక ఇప్పుడింకా తయారవ్వాలి అని ఆలోచిస్తున్నారా? ఈ అభ్యాసము కారణంగానే అష్టరత్నాల మాల విశేషంగా చిన్నదిగా తయారయింది. చాలా కొద్ది సమయమే ఉంటుంది. ఉదాహరణానికి మీరు - సెకండులో ముక్తి లేక జీవన్ముక్తి వారసత్వాన్ని తీసుకునేందుకు అందరికీ అధికారముంది అని చెప్తారు కదా. కనుక సమాప్తి సమయంలో కూడా నంబరు లభించేందుకు కొద్ది సమయమే ఉంటుంది. కాని కొద్దిగా కూడా అలజడి ఉండరాదు. బిందువు అని అంటూనే వెంటనే బిందు స్థితిలో స్థితమైపోవాలి, అంతే. బిందువు(స్థితి) కదలరాదు. అంతేకాని ఆ సమయంలో నేను ఆత్మను... నేను ఆత్మను... అని అభ్యాసం చేయడం ప్రారంభించరాదు. అది నడవదు ఎందుకంటే నలువైపుల నుండి దాడి జరుగుతుందని వినిపించాము కదా. అన్నీ చివరి ప్రయత్నము చేస్తాయి. ప్రకృతిలో ఎంత శక్తి ఉంటుందో, మాయలో ఎంత శక్తి ఉంటుందో ఆ శక్తినంతటినీ ప్రయోగిస్తాయి. వాటికి అంతిమ ప్రయత్నము మరియు మీకు అంతిమ కర్మాతీత, కర్మ బంధనముక్త స్థితి ఉంటుంది. రెండు వైపులా చాలా శక్తిశాలి దృశ్యముంటుంది. అది కూడా ఫుల్ ఫోర్స్, ఇది కూడా ఫుల్ ఫోర్స్. కాని సెకండులో పొందే విజయము విజయ ఢంకాను మ్రోగిస్తుంది. లాస్ట్ పేపరు ఏదో అర్థమయిందా! అందరూ మేము నంబరువన్‌లో రానే వస్తామనే శుభ సంకల్పమునైతే ఉంచుకుంటారు మరియు ఉంచుకోవాలి కూడా. కనుక నలువైపుల ఉన్న విషయాల పై విన్(విజయులుగా) అయినప్పుడే వన్(నంబరువన్)లో వస్తారు. ఒకవేళ ఏదైనా ఒక్క విషయంలో కొద్దిగానైనా వ్యర్థ సంకల్పాలు వచ్చినా, సమయం వ్యర్థంగా పోయినా నంబరు వెనుకకు వెళ్ళిపోతుంది కనుక చెక్ చేసుకోండి. నలువైపులా చెక్ చేసుకోండి. డబల్ విదేశీయులు అన్నిటిలో తీవ్రంగా ముందుకు వెళ్ళాలని కోరుకుంటారు కదా కనుక తీవ్ర పురుషార్థము లేక ఫుల్ అటెన్షన్‌ను ఇప్పటి నుండే ఈ అభ్యాసంలో ఇస్తూ ఉండండి. అర్థమయిందా! ప్రశ్న కూడా తెలుసు, సమయం కూడా తెలుసు కనుక అందరూ పాస్ అవ్వాలి. ఒకవేళ ముందే ఏ ప్రశ్న వస్తుందని తెలిస్తే తయారుగా ఉంటారు, పాస్ అవుతారు. మీరందరూ పాస్ అయ్యేవారే కదా!

ఈ సీజన్‌లో బాప్‌దాదా ప్రతి ఒక్కరితో కలవడమనే భండారాన్ని తెరిచి ఉంచారు. ఇకముందు ఏం జరుగుతుందో అది తర్వాత చెప్తాము. ఇప్పుడు తెరిచిన భండారము నుండి ఎవరైతే తీసుకునేందుకు వచ్చారో వారు తప్పకుండా తీసుకుంటారు. డ్రామా దృశ్యము సదా పరివర్తన అవ్వనే అవుతుంది కాని ఈ సీజన్‌లో భారతవాసులకు గానీ, డబల్ విదేశీయులకు గానీ అందరికి విశేషంగా వరదానాలైతే లభించాయి. బాప్‌దాదా ఏ ప్రతిజ్ఞ చేశారో దానినైతే నిభాయిస్తారు. ఈ సీజన్‌లోని ఫలాన్ని తినండి. ఫలమేదంటే - మిలనము, వరదానము. అందరూ సీజన్‌లోని ఫలాన్ని తినేందుకు వచ్చారు కదా. బాప్‌దాదా కూడా పిల్లలను చూసి సంతోషిస్తారు. అయినా సాకార సృష్టి కనుక అన్నీ చూడాల్సి వస్తుంది. ఇప్పుడైతే ఆనందాలను జరుపుకోండి. తర్వాతి సీజను గురించి చివర్లో వినిపిస్తాము.

సేవా స్థానాలు భలే వేరు వేరుగా ఉన్నా సేవా లక్ష్యమైతే ఒక్కటే. ఉమంగ-ఉత్సాహాలు ఒక్కటిగానే ఉన్నాయి అందుకే బాప్‌దాదా అన్ని స్థానాలకు విశేషమైన మహత్వాన్ని ఇస్తారు. ఒక స్థానానికి మహత్వముంది, మరొక దానికి తక్కువగా ఉంది అని కాదు. అలా లేదు. ఏ ధరణి పైకి పిల్లలు చేరుకున్నా అక్కడి నుండి ఏదో ఒక విశేషమైన రిజల్టు తప్పకుండా వెలువడ్తుంది. అయితే కొన్ని స్థానాలలో త్వరగా కనిపిస్తుంది, కొన్ని స్థానాలలో సమయానికి కనిపిస్తుంది. కానీ అన్నీ విశేషమైనవే. ఎంత మంచి మంచి రత్నాలు వెలువడ్డారు. మేము సాధారణమైనవారమని ఎప్పుడూ భావించకండి. అందరూ విశేషమైనవారే. ఒకవేళ ఎవరైనా విశేషమైన వారుగా లేకుంటే బాబా వద్దకు చేరుకోలేరు. విశేషత ఉంది కానీ కొందరు విశేషతను సేవలో ఉపయోగిస్తారు, కొందరు సేవలో ఉపయోగించేందుకు తయారవుతున్నారు, పోతే అందరూ విశేషమైన ఆత్మలే. అందరూ మహారథులు, మహావీరులే. ఒక్కొక్కరిని మహిమ చేయడం ప్రారంభిస్తే చాలా పెద్ద మాల తయారవుతుంది. శక్తులను చూసినట్లైతే ప్రతి శక్తి మహోన్నతమైన ఆత్మగా, విశ్వకళ్యాణకారి ఆత్మగా కనిపిస్తుంది. అలాగే ఉన్నారు కదా లేక కేవలం మీ మీ స్థానాలకే కళ్యాణకారిగా ఉన్నారా? మంచిది.

**06-09-2020 "అవ్యక్తబాప్‌దాదా" ఓంశాంతి రివైజ్: 19-03-1986 మధువనము**

## అమృతవేళ - శ్రేష్ఠమైన ప్రాప్తుల వేళ

ఈ రోజు ఆత్మిక తోటయజమాని(బాబా) తన ఆత్మిక రోజా పుష్పాల తోటను చూస్తున్నారు. ఇలాంటి ఆత్మిక గులాబీల తోట ఇప్పుడు ఈ సంగమ యుగంలోనే బాప్‌దాదా ద్వారా తయారవుతుంది. బాప్‌దాదా ప్రతి ఆత్మిక గులాబి పుష్పములోని ఆత్మీయతా సుగంధాన్ని మరియు ఆత్మీయతతో వికసించిన పుష్పాల ప్రకాశాన్ని చూస్తున్నారు. అన్నీ సుగంధభరితమైనవే కాని కొన్ని పుష్పాల సుగంధము సదాకాలానికి ఉంటుంది, కొన్నిటి సుగంధము కొంత సమయానికి మాత్రమే ఉంటుంది. కొన్ని గులాబీలు సదా వికసించి ఉంటాయి, కొన్ని అప్పుడప్పుడు వికసించి ఉంటాయి అప్పుడప్పుడు కొద్దిగా ఎండ తగిలినా లేక వాతావరణము లెక్కతో కూడా వాడిపోతాయి. అయినా అన్నీ ఆత్మిక తోటయజమాని(బాబా) తోటలోని ఆత్మిక గులాబీలే. కొన్ని కొన్ని ఆత్మిక గులాబీలలో జ్ఞాన సుగంధము విశేషంగా ఉంది, కొన్నిటిలో స్మృతి సుగంధము విశేషంగా ఉంది, కొన్నిటిలో ధారణా సుగంధము, కొన్నిటిలో సేవా సుగంధము విశేషంగా ఉంది. కొన్ని పుష్పాలు అన్ని సుగంధాలతో సంపన్నంగా ఉన్నాయి. కనుక తోటలో అన్నిటికంటే మొదట వేటి పైకి దృష్టి వెళ్తుంది? వేటి సుగంధమైతే దూరం నుండే ఆకర్షిస్తుందో ఆ వైపుకే మొదట అందరి దృష్టి వెళ్తుంది. కనుక ఆత్మిక తోటయజమాని సదా అన్ని ఆత్మిక గులాబి పుష్పాలను చూస్తారు, కాని నంబరువారుగా చూస్తారు. ప్రేమ కూడా అన్నిటితో ఉంది ఎందుకంటే ప్రతి గులాబి పుష్పానికి తోటయజమాని పట్ల అతి ప్రేమ ఉంది. యజమానితో పుష్పాలకు ప్రేమ ఉంది, యజమానికి పుష్పాలతో ప్రేమ ఉంది. అయినా ఏ పుష్పాలైతే సదా అన్ని సుగంధాలతో సంపన్నంగా మరియు సదా వికసించి ఉంటాయో అవే షో కేస్‌లో సదా ఉంచబడ్తాయి. వాడిపోయిన వాటిని ఎప్పుడూ ఉంచరు. ప్రతిరోజు అమృతవేళ బాప్‌దాదా స్నేహము మరియు శక్తుల విశేషమైన పాలన ఇస్తూ ఆత్మిక గులాబి పుష్పాలన్నిటితో మిలనాన్ని జరుపుకుంటారు.

అమృతవేళ విశేషంగా ప్రభువు పాలన తీసుకునే వేళ. అమృతవేళ విశేషంగా పరమాత్మను

మిలనం చేసే వేళ. ఆత్మీయ ఆత్మిక సంభాషణ చేసే వేళ. అమృతవేళ భోళా భండారి వరదానాల ఖజానా నుండి సహజంగా వరదానము ప్రాప్తి అయ్యే వేళ. ఏదైతే 'మనసుకు ఇష్టమైన ఫలాన్ని ప్రాప్తి చేసుకోవడం' అనే గాయనముందో అది ఈ సమయంలోని అమృతవేళ సమయానికి ఉన్న గాయనమే. శ్రమ చేయకుండా తెరచి ఉంచిన ఖజానాను ప్రాప్తి చేసుకునే వేళ. ఇలాంటి ఆహ్లాదకరమైన సమయాన్ని అనుభవంతో తెలుసుకున్నారు కదా. అనుభవీలు మాత్రమే ఈ శ్రేష్ఠమైన సుఖాన్ని, శ్రేష్ఠమైన ప్రాప్తులను తెలుసుకుంటారు. కనుక బాప్‌దాదా ఆత్మిక గులాబీలన్నిటిని చూసి చూసి హర్షిస్తున్నారు. బాప్‌దాదా కూడా 'వాహ్! నా ఆత్మిక గులాబీలు' అని అంటారు. మీరు వాహ్ వాహ్ అనే పాట పాడ్తారు కనుక బాప్‌దాదా కూడా ఇదే పాట పాడ్తారు. అర్థమయిందా.

మురళిలైతే చాలా విన్నారు. విని-విని సంపన్నమైపోయారు. ఇప్పుడు మహాదానులుగా అయి పంచే ప్లానును తయారు చేస్తున్నారు. ఈ ఉమంగము చాలా బాగుంది. ఈరోజు యు.కె అనగా ఓ.కె గా ఉండే వారి టర్న్. డబల్ విదేశీయుల ఒక్క శబ్దాన్ని విని బాప్‌దాదా సదా చిరునవ్వుతూ ఉంటారు. అది ఏది? 'థాంక్ యూ' (Thank you). థాంక్ యూ అని కూడా చెప్తుంటారు, బాబాను కూడా స్మృతి చేస్తుంటారు ఎందుకంటే అన్నిటికంటే మొదట బాబాకే మనసు నుండి ధన్యవాదాలు చెప్తారు. కనుక ఎప్పుడైనా ఎవరికైనా థాంక్ యూ చెప్తున్నప్పుడు మొదట బాబాయే గుర్తుకొస్తారు కదా. బ్రాహ్మణ జీవితంలో మొదటి ధన్యవాదాలు స్వతహాగా తండ్రి పట్లనే వెలువడ్తాయి. లేస్తూ - కూర్చుంటూ అనేకసార్లు థాంక్ యూ అని అంటారు. ఇది కూడా తండ్రిని స్మృతి చేసేందుకు ఒక విధి. యు.కె వారు అన్ని ప్రకారాల హద్దు శక్తులు గలవారిని కలిపేందుకు నిమిత్తంగా ఉన్నారు కదా. అనేక ప్రకారాల జ్ఞానానికి చెందిన శక్తులు ఉన్నాయి. రకరకాల శక్తి గలవారు, రకరకాల వర్గాల వారు, రకరకాల ధర్మాల వారు, భాషల వారు, అందరినీ కలిపి ఒకే బ్రాహ్మణ వర్గంలోకి తీసుకు రావడం అనగా బ్రాహ్మణ ధర్మంలోకి, బ్రాహ్మణ భాషలోకి రావడం. బ్రాహ్మణుల భాష కూడా వారిదే, దానిని కొత్తవారు వింటే వీరేం మాట్లడ్తున్నారని అర్థం కూడా చేసుకోలేరు. కనుక బ్రాహ్మణుల భాష, బ్రాహ్మణుల డిక్షనరీయే వేరుగా ఉంది. కనుక యు.కె వారు అందరినీ ఒక్కటిగా చేసేందులో బిజీగా ఉంటారు కదా. సంఖ్య కూడా బాగుంది, స్నేహము కూడా బాగుంది. ప్రతి స్థానానికి తన తన విశేషత అయితే ఉండనే ఉంది కాని ఈ రోజు యు.కె వారి గురించి వినిపిస్తున్నారు. యజ్ఞ స్నేహీలు, యజ్ఞ సహయోగుల విశేషత బాగా కనిపిస్తుంది. ప్రతి అడుగులో మొదట యజ్ఞము అనగా మధువన భాగాన్ని తీసేందులో మంచి నంబరుతో ముందుకు వెళ్తున్నారు. డైరెక్టుగా మధువనాన్ని స్మృతి చేయడం ఒక ప్రత్యేకమైన లిఫ్ట్‌గా అవుతుంది. ప్రతి కార్యంలో, ప్రతి అడుగులో మధువనము అనగా తండ్రి స్మృతి ఉంది లేక తండ్రి చదివించే చదువు ఉంది లేక తండ్రి తినిపించే బ్రహ్మాభోజనముంది లేక తండ్రి మిలనము ఉంది. మధువనము స్వతహాగానే తండ్రి స్మృతిని ఇప్పిస్తుంది. ఎక్కడ ఉన్నా మధువనము గుర్తు రావడమనగా విశేషమైన స్నేహము లిఫ్ట్ వలె అయిపోతుంది. ఎక్కే శ్రమ నుండి విడుదలైపోతారు. సెకండులో స్విచ్ ఆన్ చేశారు వెంటనే చేరుకున్నారు.

బాప్‌దాదాకు వేరే ఏ వజ్రాలు, ముత్యాలు అవసరం లేదు. బాబాకు స్నేహంతో కూడిన చిన్న వస్తువే వజ్రము, రత్నము. అందుకే సుదాముని పచ్చి అటుకులు గాయనము చేయబడ్డాయి. దీని భావార్థమేమంటే స్నేహంతో కూడిన చిన్న సూదిలో కూడా మధువనము గుర్తుకొస్తుంది. కనుక అది

కూడా చాలా పెద్ద అమూల్య రత్నము ఎందుకంటే అది స్నేహానికి వెల. విలువ స్నేహానిది, వస్తువుది కాదు. ఒకవేళ ఎవరైనా ఊరకే భలే ఎంత ఇచ్చినా అందులో స్నేహము లేకుంటే వారిది జమ అవ్వదు. స్నేహంతో కొద్దిగా జమ చేసుకున్నా వారిది పదమాలు జమ అవుతుంది. కనుక తండ్రికి స్నేహమంటే ఇష్టము. కనుక యు.కె వారిలో యజ్ఞ స్నేహీ, యజ్ఞ సహయోగుల విశేషత ఆది నుండి ఉంది. ఇదే సహజయోగము కూడా. సహయోగమే సహజయోగము. సహయోగం చేయాలనే సంకల్పం వచ్చినప్పుడు స్మృతి అయితే తండ్రిదే వస్తుంది కదా. అప్పుడు సహయోగులు, సహజ యోగులుగా స్వతహాగానే అవుతారు. యోగము తండ్రితో ఉంటుంది, మధువనము అనగా బాప్‌దాదాతో యోగము. కనుక సహయోగులుగా అయ్యేవారు కూడా సహజయోగులుగా అయ్యే సబ్జెక్టులో మంచి నంబరు తీసుకుంటారు. హృదయపూర్వకంగా చేసే సహయోగము బాబాకు ప్రియమైనది అందుకే ఇక్కడ స్మృతిచిహ్నంగా దిల్‌వాలా మందిరాన్ని నిర్మించారు. కనుక దిల్‌వాలా తండ్రికి హృదయపూర్వక స్నేహము, హృదయపూర్వక సహయోగమే ప్రియమైనవి. చిన్న హృదయం గలవారు చిన్న వ్యాపారము చేసి అందులోనే సంతోషపడ్తారు. విశాల హృదయము గలవారు బేహద్ వ్యాపారము చేస్తారు. పునాదిలో విశాలమైన హృదయం ఉంది కనుక విస్తారము కూడా విశాలంగా అవుతోంది. ఉదాహరణానికి కొన్ని చోట్ల వృక్షాలను చూస్తే ఆ వృక్ష శాఖలు కూడా కాండంగా అయిపోయి ఉంటాయి. కనుక యు.కెలో పునాది నుండి కాండమూ వెలువడింది, శాఖలూ వెలువడ్డాయి. ఇప్పుడు ఆ శాఖలు కూడా కాండంగా అయిపోయాయి. ఆ కాండము నుండి కూడా శాఖలు వెలువడ్తున్నాయి. ఆస్ట్రేలియా వెలువడింది, అమెరికా, యూరోప్, ఆఫ్రికా వెలువడ్డాయి. అన్నీ కాండంగా అయిపోయాయి. అంతేకాక ప్రతి కాండము యొక్క శాఖలు కూడా బాగా వృద్ధి చెందుతున్నాయి ఎందుకంటే పునాది, స్నేహము మరియు సహయోగమనే నీటితో దృఢంగా ఉంది కనుక విస్తారము బాగుంది అంతేకాక ఫలాలు కూడా బాగున్నాయి. మంచిది.

## వరదానము :- “దేహ భావాన్ని త్యాగము చేసి నిక్రోధిగా (కోపం లేకుండా) అయ్యే నిర్మానచిత్త భవ ”

ఏ పిల్లలైతే దేహ భావాన్ని త్యాగం చేస్తారో వారికి ఎప్పుడూ క్రోధం రాజాలదు ఎందుకంటే క్రోధం వచ్చేందుకు రెండు కారణాలున్నాయి. ఒకటి - ఎవరైనా అసత్యం చెప్పినప్పుడు, రెండు - ఎవరైనా నింద చేసినప్పుడు. ఈ రెండు విషయాలే క్రోధానికి జన్మనిస్తాయి. ఇలాంటి పరిస్థితిలో ‘నిర్మానచిత్తులు’ అనే వరదానము ద్వారా అపకారుల పై కూడా ఉపకారము చేయండి, తిట్టేవారిని ఆలింగనం చేసుకోండి, నిందించేవారిని సత్యమైన మిత్రులుగా భావించండి - అప్పుడు అద్భుతమని అంటారు. ఎప్పుడైతే ఇలాంటి పరివర్తన చూపిస్తారో అప్పుడు విశ్వం ముందు ప్రసిద్ధమవుతారు.

## స్లోగన్ :- “ఆనందాన్ని అనుభవం చేయాలంటే మాయకు అధీనమవ్వడం వదిలి స్వతంత్రులుగా అవ్వండి.”

06-09-2020 ఓంశాంతి క్విజ్ రివైజ్: 01-03-1986 మధువనము

**కనీసం 7 ప్రశ్నలకు కరెక్టుగా జవాబులుంటే పాస్ మార్కులు. అనగా 70% కావాలి**

1) మీ అనాది స్వరూపము ఏది ? ( ) అ) బిందు రూపము ఆ) బీజరూపము ఇ) స్వీట్ సైలెన్స్

2) నష్టోమోహా సమర్థ స్వరూపమని దేనినంటారు ?

జవాబు –

3) ఒక్క సెకండులో సైలెన్స్ స్థితిలో స్థితమయ్యే అభ్యాసాన్ని ఏమని అంటారు ? ( )

అ) ఆత్మిక డ్రిల్లు ఆ) బిందురూప స్థితి ఇ) జ్వాలారూప స్థితి

4) వాటికి అంతిమ ప్రయత్నము మరియు మీకు అంతిమ ................., ............................. స్థితి ఉంటుంది.

5) సెకండులో పొందే విజయము ............................... ను మ్రోగిస్తుంది.

6) యు.కె వారిలో ఉన్న విశేషతలు ............................ మరియు ........................

7) ఆనందాన్ని అనుభవం చేయాలంటే ............................... ను వదిలి స్వతంత్రులుగా అవ్వండి.

8) నలువైపులా ఉన్న విషయాల పై ................. అయినప్పుడే ............... లో వస్తారు.

9) షో కేస్‌లో ఎలాంటి పుష్పాలు ఉంచబడ్డాయి ?

జవాబు –

10) జతపరచుము –

| | | |
|---|---|---|
| అ) అవినాశి సంస్కారము | 1) శ్రేష్ఠమైన ప్రాప్తుల వేళ | ( ) |
| ఆ) ఆది స్వరూపము | 2) పదమాల జమ | ( ) |
| ఇ) అమృతవేళ | 3) మిలనము, వరదానము | ( ) |
| ఈ) థాంక్ యూ చెప్పడం | 4) సహజయోగులు | ( ) |
| ఎ) తండ్రికి ప్రియమైనది | 5) బేహద్ వ్యాపారము | ( ) |
| ఏ) స్నేహంతో జమ | 6) సైలెన్స్ | ( ) |
| ఐ) విశాల హృదయము | 7) ఓ.కె గా ఉండేవారు | ( ) |
| ఒ) సీజను ఫలము | 8) స్నేహము | ( ) |